బుధవారం 4, సెప్టెంబరు 2024

ఆధిపత్యం కోసం పోరాడుతున్న తెలుగు నాయకులు

ఎవరి వర్గాలతో వారు సమావేశాలు

విశాలాంధ్ర-పాడేరు : ఇప్పటివరకు నివురుగప్పిన నిప్పులాఉన్నా పాడేరు నియోజకవర్గం తెలుగు నాయకుల్లో ఇప్పుడిప్పుడే బయటపడుతున్న ఆదిపత్య వర్గ పోరు. ఇప్పట్లో సార్వత్రిక ఎన్నికలు లేనప్పటికీ ఇప్పటికీ స్థానిక సంస్థల ఎన్నికలకుఇంకా సమయం ఉన్నప్పటికీ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఉన్నందున స్థానికంగా బలాబలాలు నిరూపించుకోవడానికి పాడేరు నియోజకవర్గ నాయకులు ఇప్పటినుంచే వారి వర్గాలతో సంప్రదింపులు జరుపుతున్నారు. నామినేటెడ్ పదవులకోసం నియోజకవర్గ ప్రతినిధులను వారి వారి అనునాయాలతో ఇప్పటినుంచే భర్తీ చేసి వారి వర్గాన్ని ఆదిపత్యాన్ని చేలాయించాలని ప్రయత్నాలలో నియోజకవర్గ ముఖ్య నాయకులు తాపత్రయం పడుతున్నారు.ప్రచార్ధి వర్గాలను ఇప్పటినుంచే నిర్వీర్యం చేస్తే వారి భవిష్యత్తుకి అడ్డుందని ఇప్పటినుంచే ప్రయత్నలు చేస్తున్నారు. గతసర్వత్రిక ఎన్నికల్లో పాడేరు నియోజవర్గంలో కూటమి ప్రభుత్వం ఓటమిచెందినప్పటికీ రాష్టంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటంతో స్థానిక ముఖ్య నాయకులకు ప్రభుత్వం సహకారం అందిస్తుదాని వారి ఆధిపత్యం నిరూపించుకొంటే ప్రభుత్వ సహకారంతో ప్రజలలో మంచిపేరు తెచ్చుకొని వాళ్ళ రాజకీయ జీవితాలను నల్లేరు మీద నడకల చేసుకోవాలను కొంటున్నారు. దానికోసం ఎవరివర్గాలకు వారు సమావేశపర్చి ప్రత్యర్ధి వర్గాలను నిర్వీర్యంచేసి వారి ఆధిపత్యాన్ని నిరూపించుకొనే ప్రయత్నల్లో పాడేరు నియోజకవర్గం నాయకులు ఉన్నారు. దీనిపై పార్టీ క్యేడర్ లోను జిల్లా నాయకులోను జీవితాంతం తెలుగుదేశం పార్టీ అభ్యునతికి పాటుపడిన సామాన్య కార్యకర్తల్లో గందరగోళం పరిస్థితిలు ఏర్పడుతున్నాయి. దీనిపై పార్టీ అదిష్టానం స్పందించి పార్టీ నాయకులను ఎకతాటిపై తీసుకొచ్చి, పార్టీని బలోపేతం చేయాలని తెలుగుదేశం పార్టీ మండల నాయుకులు, నిస్వార్ధక కార్యకర్తలు, అభిమానులు అభిప్రాయవ్యక్తం చేస్తున్నారు.

ప్రధానోపాధ్యాయిని నిర్లక్ష్యంతోనే అధికారులు చర్యలు

ఎమ్మెల్యే మత్స్యలింగం, జడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర

విశాలాంధ్ర-దుంబ్రిగూడ : బాధ్యత గల విధులు చేపడుతూ విద్యార్థుల ఆరోగ్యంపై నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోనే ఆమెపై ఐటీడీఏ పీవో చర్యలు తీసుకున్నారని అరుకు ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగం, జడ్పీ 'చైర్పర్సన్ సుభద్ర, వైసిపి అల్లూరి జిల్లా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మిలు స్పష్టం చేశారు. మండలంలోని జాముగుడ ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో మంగళ వారం వారు సందర్శించారు. అస్వస్థతతో కోలుకున్న విద్యార్థులనువారు పరామర్శించారు. విద్యార్థులకు వండి పెట్టిన భోజన మెనూను పరిశీలించి రుచి చూశారు. నిత్యావసర సరకులు, కూరగాయల గదిని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలన్నారు. రోజు వారి మెనూను పరిశీలించే బాధ్యత విద్యార్థి లీడర్లు చూసుకోవాలన్నారు. ఆహ్లాదకర వాతావరణంలో నాణ్యమైన మెనూనుతోపాటు ఉన్నత విద్యను అభ్యసించాలన్నారు. తప్పు చేసిన యాజమాన్యంకు వత్తాసు పలకకుండా, క్రమశిక్షణతో మెలిగి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని సూచించారు. పిల్లలపై దృష్టిసారించాలని ఉపాధ్యాయులను సూచించారు. జడ్పీ-నిధులతో భోజనశాల ఏర్పాటయ్యేలా చూస్తామని జడ్పీ చైర్పర్సన్ సుభద్ర అన్నారు. విద్యార్థులకు పెట్టే పోషకాహార విషయంలో పొట్టకొట్టకుండా. చూడాలన్నారు. నాణ్యమై ఆహారంతోనే శారీక ఎదుగుదల, ఆరోగ్య వంతులుగా ఉండడానికి-దోహదపడుతుందని చెప్పారు. ఘటనకు కారుకు లైన చర్యలు తీసుకుని ఇలాంటి దురదృష్టకర సంఘటన పునరావృత్తం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. మరోమారు పాఠశాలలో వస్తామని తీరు మార్చుక పోతే చర్యలు తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, ఈశ్వరి, జడ్పిటీపీ సభ్యురాలు జానకమ్మ, వైస్ ఎంపీపీ లల్లిత ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ ఉపాధి చూపాలి

ఐదేళ్లపాటు ప్రభుత్వం మద్యం దుకాణాల్లో పనిచేశాం

విశాలాంధ్ర- వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలో ఐదేళ్ల పాటు ప్రభుత్వ మద్యం దుకాణాల్లో పని చేసేమాకు ప్రత్యామ్నాయ ఉపాధి చూపాలని ఏపీ బేవరేజస్ కార్పొరేషన్ కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉద్యోగులు వి.ఆర్.పురం ప్రభుత్వ మద్యం దుకాణం సూపర్వైజర్ మడకం కిషోర్ కుమార్ అన్నారు. మంగళవారం మండలం లోని స్థానిక ఎమ్మార్వో సుబ్బారావు, స్థానిక ఎస్సై సత్యనారాయణ కు వినతి పత్రాలు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం అక్టోబర్ 1 నుంచి నూతన మద్యం పాలసీ విధానాన్ని అమలు చేయనున్న నేపథ్యంలో అందులో పని చేసే సూపర్ వైజర్లు, సేల్స్ మెన్లు తమకు ఉపాధి చూపించాలని, లేకుంటే 7న దుకాణాలు బంద్ చేసి ఉద్యమ బాటకు సన్నద్ధమౌతున్నారు. ఈ టీడీపీ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత ప్రభుత్వం మద్యం దుకాణాలు బంద్ చేసి టెండరింగ్ విధానం ద్వారా మద్యం దుకాణాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఈ విధానం వల్ల తాము ఉపాధి కోల్పో వడమే కాకుండా తమ కుటుంబాలు రోడ్డున పడనున్నాయన్నారు. అందువల్ల ప్రభుత్వానికి తాము వ్యతిరేకం కాదని, అవుట్ సోర్సింగ్ ద్వారా తీసుకున్న తమకు ప్రత్యామ్నాయంగా ఉపాధి అవకాశాలు కల్పించి తమ కుటుంబాలు రోడ్డున పడకుండా చూడాలని కోరారు. ఈ విషయంపై ఇప్పటికే ఏపీ బేవరేజస్ కార్పొరేషన్ కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉద్యోగులు మంత్రులను కలిసి వినతిపత్రాలు కూడా ఇచ్చామన్నారు. వారి నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో తాము 7న మద్యం దుకాణాల బంద్ కు పిలుపునిచ్చామన్నారు. అందువల్ల ప్రభుత్వం తమ పట్ల ఉన్న వైఖరీని వెల్లడించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మడకం కిషోర్ కుమార్ సూపర్వైజర్, బేతే రాజేష్ సేల్స్ మెన్, ముల్లి ముత్తయ్య సేల్స్ మాన్, బేత నరసింహారావు సూపర్వైజర్, కరక రాజ్ కుమార్ సేల్స్ మాన్, తాటి వీరబాబు సేల్స్ మాన్, కడుపు శ్యామ్ కుమార్ సేల్స్ మాన్, సార పాండురాజు సేల్స్ మెన్, చీమల వెంకన్న బాబు వాచ్మెన్, చీమల సత్తిబాబు వాచ్మెన్ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహార మాసోత్సవం

విశాలాంధ్ర-జీకే వీధి : గూడెం కొత్త వీధి మండల కేంద్రంలో ఐసిడిఎస్ సిడిపిఓ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో హెల్త్ డిపార్ట్మెంట్ అంగన్వాడి సిబ్బందితో ఐసిడిఎస్ కార్యాలయం నుండి కూడలి జంక్షన్ వరకు భారీ ర్యాలీ చేపట్టారు. సిడిపిఓ లక్ష్మీదేవి ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లల తల్లులు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. కాయకూరలు పప్పు దినుసులు వీటిలో పౌష్టిక ఆహారం విటమినులు ఉంటుందని పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అచ్యుత్, అంగన్వాడి సూపర్వైజర్ మోహిని ,రామలక్ష్మి, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశా కార్యకర్తలు ఇతరులు పాల్గొన్నారు.

నూతన పాఠశాలకు ఈఎంఆర్ఎస్ విద్యార్థులను మాత్రమే తరలించాలి

కలెక్టర్‌కు విద్యార్థుల తల్లిదండ్రులు వినతి

విశాలాంధ్ర-పెదబయలు : మండలంలో నూతనంగా నిర్మించిన ఈఎంఆర్ఎస్ పాఠశాలలో పెదబయలు ఈఎంఆర్ఎస్ విద్యార్థులను మాత్రమే తరలించుటకు చర్యలు తీసుకోవాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు. సోమవారం అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పలువురు తల్లిదండ్రులు మాట్లాడుతూ పెదబయలు ఈఎంఆర్ఎస్ పాఠశాలలో ఇప్పటివరకు పెదబయలు హుకుంపేట పాడేరు పాఠశాలలకు సంబంధించిన విద్యార్థులు అందరూ ఒకే చోట ఉంటున్నారని దీనివలన విద్యార్థులు అకామిడేషన్ ఇబ్బందిగా మారి నానా అవస్థలు పడుతున్నారని సరైన సదుపాయాలు లేకపోవడం వల్ల కొంతమంది విద్యార్థులు ఇంటి ముఖం పట్టే పరిస్థితి ఏర్పడిందని వారు అన్నారు అయితే ఇప్పుడు నూతనంగా నిర్మించిన భవనం ఈ నెలలో ప్రారంభం జరుగుతుందని మరల మూడు పాఠశాలలకు సంబంధించిన పిల్లలకు అదే భవనంలో మార్చాలని అధికారులు భావిస్తున్నారని దానివలన పిల్లలకు పూర్తిస్థాయిలో తరగతి గదులు మరియు హాస్టల్ గదులు చాలక మరల విద్యార్థులు ఇదే పరిస్థితిని అనుభవించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు అందువలన నూతన భవనంలో పెదబయలు ఈఎంఆర్ఎస్ పాఠశాల విద్యార్థులకు మాత్రమే తరలించి పాడేరు హుకుంపేట విద్యార్థులను పాత భవనంలో కొనసాగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించారు కలెక్టర్ సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు చైర్మన్ ఏ భాస్కరరావు పి రాజు కొంట రామారావు కేశవరావు ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలి

విశాలాంధ్ర-సీలేరు: ఆశా వర్కర్ల డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని సీఐటీయు (యుఈసీడబ్ల్యాయు) రాష్ట్ర కమిటీ సభ్యులు టీ.విష్ణుకుమార్ ఆధ్వర్యంలో సీలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మస్తాన్‌వల్లికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఆశ వర్కర్లు, కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు తమ డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఎన్నో ఏళ్ల నుండి వైద్య శాఖలో పనిచేస్తున్న ఆశా వర్కర్లు, కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు చాలీచాలని జీతాలతో ఎన్నో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ ఒకపక్క అధికారుల వేధింపులు, రాజకీయ నాయకుల వత్తిళ్లతో మానసికంగా కృంగిపోతూ అత్యంత దుర్భరమైన జీవితాలను గడుపుతున్నారన్నారు. అత్యంత ప్రమాదకరమైన కోవిడ్ 19 సమయంలో కూడా వృత్తిపట్ల అంకితభావంతో తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి అహర్నిశలు ప్రజలకు ఎనలేని సేవలు చేస్తున్నారని, కావున వీరి సమస్యలు పరిష్కరించాలని కోరారు.

పించన్ల పంపిణీలో జిల్లా ప్రథమ స్థానం : కలెక్టర్ అభినందన

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : పించన్ల పంపిణీలో జిల్లా ప్రథమ స్థానం సాధించడం పట్ల జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ సంబంధిత అధికారులను అభినందించారు. జిల్లాలో 1,25,262 మంది లబ్ధిదారులకు పించన్లు విడుదల కాగా 1,24,681 మందికి పంపిణీ చేసి 99.54 శాతం పంపిణీతో అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది. మొదటి రోజైన ఆగష్టు 31 వ తేదీనాడే రాత్రి 11.00 గంటల సమయానికి జిల్లా వ్యాప్తంగా 93 శాతం మంది లబ్దిదారులకు పంపిణీ చేసిన సచివాలయ సిబ్బంది ప్రజల మన్ననలు పొందారు. ఈ సందర్భంగా పించన్ల పంపిణీని నిరంతరం పర్యవేక్షించిన డిఆర్డిఏ పిడి వి. మురళిని కలెక్టర్ అభినందించారు. అదేవిధంగా వర్షం పడుతున్నప్పటికీ క్షేత్ర స్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షించిన ఎంపిడిఓలను, క్షేత్ర స్థాయిలో ఎన్నో కష్ట నష్టాలకు ఓర్చి సకాలంలో లబ్దిదారులకు పించన్లు పంపిణీ చేసిన సచివాలయ సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. ఇదే స్ఫూర్తిని ప్రతి నెలా కొనసాగించి జిల్లాను మొదటి స్థానంలో నిలబెట్టాలని సంబంధిత సిబ్బందిని, అధికారులను కలెక్టర్ విజ్ఞప్తి చేసారు.

నిరుపేద చిన్నారులకు పాల డబ్బాల వితరణ

విశాలాంధ్ర-దుంబ్రిగూడ : మండలంలోని కంద్రుం పంచాయతీ గొందిగుడ గ్రామానికి చెందిన వంతాల. సొయిత ఇద్దరు కవల పిల్లలకు జన్మనిచ్చి అనారోగ్యంతో మృతి చెందింది. గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేంద్ర యూనిటీ ఫర్ చారిటీ ట్రస్టుకు సమాచారం అందించారు. స్పందించిన ట్రస్టు ప్రతినిధి నీలిజోస్పిన్ గిరిజన సంఘం నాయకులతో కలిసి అరుకులో బాధిత కుటుంబానికి పాల డబ్బాలను వితరణ చేశారు. ఆర్థిక ఇబ్బందులున్న ఉన్న బాధిత కుటుంబానికి నెలనెల పాల డబ్బాలను పంపిణీ చేస్తామని ఆమె అన్నారు. ట్రస్టు ఔదర్యంతో బాధిత కుటుంబీకులు కృతజ్ఞతలు తెలిపారు. గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సూర్యనారాయణ, నాయకులు రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక లోపంతో నిలిచిపోయిన ఆర్టీసీ బస్సు

విశాలాంధ్ర-మారేడుమిల్లి : గోకవరం డిపో నుండి మారేడుమిల్లి మీదుగా ప్రతిరోజు పాటకోట వెళ్లే ఆర్టిసి బస్సు మంగళవారం పోతవరంవద్ద సాంకేతిక లోపం తలెత్తడంతో బస్సు అక్కడే ఆగిపోయింది. బస్సులో20 మందిప్రయాణికులు ప్రయాణిస్తుండగా ఈ సమస్య తలెత్తడంతో మార్గ మధ్యలో నిలిచిపోయింది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. పలువురు ఆటోలు, ఇతర వాహనాల సహాయంతో వారి గ్రామాలకు వెళ్లిపోయినట్టు స్థానికులు తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల్లో కండిషన్స్ కలిగిన బస్సులను నడపాలని, గతంలో ఎన్నోసార్లు ఇటువంటి సమస్యలు ఎదురైనప్పటికీ మళ్లీ మళ్లీ సమస్య పునరావృతం కావడంతో, ప్రయాణికులు మండిపడ్డారు.

విశాలాంధ్ర
పార్వతీపురం మన్యం

పాఠశాలలు జాతీయస్థాయి అవార్డులు సాధించాలి : కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం : జిల్లాలో పాఠశాలలు జాతీయస్థాయి అవార్డులు సాధించాలని కలెక్టర్ ఏ.శ్యామ్‌ప్రసాద్ పిలుపునిచ్చారు. పిఎంశ్రీ కార్యక్రమం క్రింద ఎంపికైన పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లా పాఠశాలలు అగ్రగామిగా నిలుచుటకు చర్యలు చేపట్టాలన్నారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థుల్లో నిగూఢంగా ఉన్న సృజనాత్మక శక్తిని బయటకు తీయాలని, ప్రతి విద్యార్థి అన్ని రంగాల్లో నిష్ణాతుడిగా తయారు కావడానికి అన్ని అవకాశాలను ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. విద్యార్థులను సైన్స్ ఫెయిర్, క్రీడా ఉత్సవాలు, సామాజిక కార్యక్రమాల్లో భాగస్వాములను చేసి వాటి పట్ల స్పష్టమైన అవగాహన వచ్చే విధంగా చేయాలని, భవిష్యత్తులో స్వతహాగా కార్యక్రమాలు చేపట్టే స్థాయికి తీసుకు వెళ్లాలని ఆయన సూచించారు. ప్రతి విద్యార్థి సొంతంగా ఒక కార్యక్రమాన్ని గూర్చి వివరించడంతో పాటు చేసి చూపించే స్థాయిలో ఉండాలని అన్నారు. ఇందుకుగాను విద్యతో పాటు ఇతర కార్యకలాపాలలో విద్యార్థులబ భాగస్వామ్యం చేయాలని ఆయన చెప్పారు. మా బడి-మా తోట వంటి కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టి వాటిలో కాయగూరలను పెంచడం మాత్రమే కాకుండా వాటి వల్ల అందే పౌష్టిక ఆహారం విలువలు, వ్యవసాయం, మొక్కల పెంపకంలో మెలకువలు వంటి అంశాలను బోధించాలని అన్నారు. క్రీడల్లో శిక్షణ ఇస్తూ మంచి మెలకువలు నేర్పించాలని తద్వారా జాతీయ, అంతర్జాతీయ స్థాయికి వెళ్ళగలిగే అవకాశాలు ఉంటాయని ఆయన తెలిపారు. ప్రతి ఉపాధ్యాయుడు ఒక్కో రకమైన కార్యకలాపాల్లో చొరవ తీసుకోవాలని తద్వారా పిల్లలకు వాటిలో ప్రత్యేకమైన శిక్షణ ఇవ్వవచ్చని చెప్పారు. విద్యార్థుల్లో లేదా ఆయా గ్రామాల్లో రక్తహీనత ఉన్నవారిని గుర్తించి, రక్తహీనత నివారించి ఆదర్శంగా నిలవాలని సూచించారు. పాఠశాలలకు సోషల్ మీడియాను ఏర్పాటు చేసి పాఠశాలలో చేస్తున్న మంచి కార్యక్రమాలను పోస్ట్ చేయవచ్చని తద్వారా పిల్లల్లో సైతం ఆసక్తి పెరుగుతుందని సూచించారు.

పీఎంశ్రీ పాఠశాలలు ప్రత్యేకతను చాటుకోవాలి : పిఎంశ్రీ కార్యక్రమం క్రింద జిల్లాలో 19 పాఠశాలలు ఎంపికయ్యాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ పాఠశాలలో త్రాగునీరు, మరుగు దొడ్లు, మైదానం ఇతర మౌలిక సదుపాయాలు పరిశీలించిన మీదట ఎంపిక చేయడం జరిగిందని చెప్పారు. 19 పాఠశాలలు మరిన్ని ప్రత్యేక చర్యలు చేపట్టి జాతీయ స్థాయి అవార్డులు పొందుటకు కృషి చేయాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. ఇందుకుగాను గణాంకాలను కచ్చితత్వంతో ఆన్లైన్లో పొందుపరచాలని సూచించారు. ఈసమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి గారు పగడాలమ్మ, నోడల్ అధికారి పీ లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి

విశాలాంధ్ర-పాలకొండ : లుంబూరు వద్ద గల పాలకొండ అర్బన్ లే అవుట్ గృహ నిర్మాణాలు వేగవంతం చేసే ప్రక్రియలో భాగంగా మంగళవారం నగర పంచాయితీ కార్యాలయంలో హౌసింగ్ ఎ.ఇ, ఎమినిటీస్ సెక్రటరీలతోను, కాంట్రాక్టర్లతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో కమీషనర్ సామంచి సర్వేశ్వరరావు మాట్లాడుతూ గృహ నిర్మాణాలు వేగవంతం అయ్యేవిధంగా ప్రణాళిక సిద్ధం చేసుకుని త్వరితగతిన నిర్మాణాలు పూర్తిచేయాలన్నారు. 2025 మార్చ్ నాటికి గృహాలు పూర్తికావాలని, అనంతరం వాటికి బిల్లులు పడవని తెలియజేశారు. లబ్ధిదారులంతా స్లాబులు, ప్లాస్టరింగ్ కిటికీలు మొదలగు పనులు పూర్తిచేసేలా చూడాలన్నారు. గృహ లబ్ధిదారుల వివరాలను పరిశీలించి ఇళ్ల యొక్క స్టేజ్ అప్డేషన్ గూర్చి పూర్తి వివరాలను సమీక్షించారు. సంబందిత లబ్దిదారుల మేస్త్రీలతో ఫోనులో మాట్లాడి త్వరితగతిన గృహనిర్మాణాలు పూర్తిచేయాలని సూచించారు. సచివాలయ సిబ్బంది లబ్ధిదారులకు పూర్తి అవగాహన కల్పించి గృహ నిర్మాణాలు శతశాతం పూర్తి అయ్యేవిధంగా కృషి చేయాలన్నారు. గృహ నిర్మాణాలకు గాను యంత్రాంగమంతా అన్ని వసతులు కల్పిస్తున్నందున లబ్ధిదారులంతా వారి గృహ నిర్మాణాలు ఉత్సాహంగా పూర్తిచేయాలన్నారు. లబ్ధిదారులంతా ఈ సదవకాశాన్ని వినియోగించుకుని గృహాలను నిర్మించుకోవాలన్నారు. సిబ్బంది అంతా పూర్తి నిబద్ధతతో పనిచేసి గృహ నిర్మాణదారులకు వచ్చే సందేహాలను నివృత్తి చేసి నిర్మాణాలు వేగవంతం అయ్యేటట్లు చర్యలు చేపట్టాలని సూచించారు.

నాటుసారా స్థావరాలపై దాడి

- 1800 లీటర్ల ఊట ధ్వంసం
- 20 లీటర్ల నాటుసారా స్వాధీనం

విశాలాంధ్ర-జియ్యమ్మవలస: మండలంలోని చినమేరంగి గ్రామపరిధిలో దళితవాడవద్ద నాటుసారా స్థావరంపై స్పెషల్ బ్రాంచ్ మరియు చినమేరంగి పోలీస్ స్టేషన్ సిబ్బంది క్యాట్ పార్టీ సంయుక్తంగా మంగళవారందాడిచేశారు. ఈదాడిలో భూమిలో పాతిపెట్టిన 18 లీటర్ల ఊటను ధ్వంసం చేశారు. అనంతరం 20లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకుని కేసునమోదు చేసినట్టు చినమేరంగి ఇంచార్జి ఎస్ఐ పి అనీష్ తెలిపారు. ఈ దాడిలో స్పెషల్ బ్రాంచ్ ఏఎస్ఐ రాంబాబు, చినమేరంగి ఏఎస్ఐ పత్రికకాసులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య శిబిరాలు పల్లె ప్రజలకు వరం : ఎమ్మెల్యే విజయచంద్ర

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : వైద్య శిబిరాలు మారుమూల ప్రాంతాల్లో పల్లె ప్రజలకు వరంలా కలిసి వస్తాయని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. మండలంలోని ఎం.ఆర్.నగర్‌లో జరిగిన వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు.కార్పొరేట్ ఆసుపత్రులు వైద్య నిపుణులతో ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకుంటే ఉపయుక్తమని అన్నారు. ప్రభుత్వం ఆస్పత్రులను బలోపేతం చేసి అనేక సౌకర్యాలు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువస్తుంది అన్నారు. అయినప్పటికీ కొంతమంది ఆసుపత్రికి వెళ్లకుండా ఇంటి వద్ద వైద్యం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్య సమస్యలకు నిపుణులను సంప్రదించాలని సూచించారు.గతంలో శారీరక శ్రమ ఎక్కువగా ఉండేదని ఆ కారణంగా ఆరోగ్యం కూడా చక్కగా ఉండేదని అన్నారు.ప్రస్తుత రోజుల్లో శారీరక శ్రమ తగ్గడంతో అనేక అనారోగ్యం సమస్యలుఎదురవుతున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో జేమ్స్ ఆస్పత్రి వైద్యులు సిబ్బంది టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

తల్లి బిడ్డల ఆరోగ్యం, పోషకాహారంపై దృష్టి సారించండి

విశాలాంధ్ర-సీతంపేట: సంపూర్ణత అభియాన్‌లో భాగంగా కుసిమి పిహెచ్‌సి పరిధిలోని ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, ఎం ఎల్‌హెచ్‌పిలకు తల్లి బిడ్డల ఆరోగ్యం, పోషణపైన అవగాహన శిక్షణ సదస్సు నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో గీతాంజలి తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో, మెడికల్ ఆఫీసర్ చాందిని, ఐసిడిఎస్ సూపర్వైజర్లు లావణ్య, విస్సమ్మ అంగన్వాడి నిర్వహణ, మహిళల పిల్లల ఆరోగ్యంపట్ల శ్రద్ధ వహించాలని చెప్పడం జరిగింది. గ్రామస్థాయి లోనే సంపూర్ణ పోషణ అభియాన్ నిర్వహించడానికి గ్రామస్తులందరికీ అవగాహన కల్పించడం సిరి ధాన్యాలు పండించడం, వాటిని వాడడం ముఖ్యమని సందేశం ఇవ్వడం జరిగింది. న్యూట్రిషన్ వీక్ జాతీయ పోషణ వారోత్సవాల్లో భాగంగా గ్రామస్థాయి ఆరోగ్య కార్యదర్శి, ఆశ వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది సమన్వయంతో అందరికీ పోషణపట్ల అవగాహన కల్పించాలని చెప్పడం జరిగింది. రక్తహీనతను తగ్గించడం కొరకు ఐరన్, పోషకాలు ఎక్కువగా ఉన్నటువంటి ఆహారాలు రోజువారి తీసుకోవాలని చెప్పడం జరిగిందని తెలిపారు.

5న ఉపాధ్యాయ దినోత్సవం

విశాలాంధ్ర-పార్వతీపురం : సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని జిల్లా విద్యా శాఖ అధికారి గార పగడాలమ్మ తెలిపారు. మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గురుపూజోత్సవం సెప్టెంబర్ 5నఉదయం 9 గంటలకు లయన్స్ కళ్యాణ మండపంలో నిర్వహించడం జరుగుతుందని ఆమె చెప్పారు. కార్యక్రమంలో భాగంగా ఉత్తమ ఉపాధ్యాయులకు జిల్లా స్థాయిలలో పురస్కారాలు, గౌరవసత్కారాలు జరుగుతాయని, కలెక్టర్ ఏ.శ్యామ్‌ప్రసాద్, ప్రజాప్రతినిధులు పాల్గొంటారని ఆమె చెప్పారు.

వైద్య పరికరాల పంపిణీ : ఎమ్మెల్యే విజయ్‌చంద్ర

విశాలాంధ్ర-బలిజిపేట : మండల కేంద్రంలోని ప్రాథమిక కేంద్రానికి స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా సౌజన్యమీతో కొనుగోలు చేసిన రూ.7,99,676/-ల వైద్య పరికరాలను మంగళవారం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈప్రాజెక్టుకు సహకరించిన సీజీఎం, డీజీఎం (సీడీఓ), ఏజీఎంలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈసందర్భంగా సమావేశాన్ని నిర్వహించారు. ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో బ్యాంకుఅధికారులకు ఆయన సభాముఖంగా అభినందనలు తెలియజేసారు. ఆసుపత్రి రోగులకు అవసరమైన విశ్రాంతి కుర్చీలు, రెండు కంప్యూటర్లు, ఫ్రిడ్జ్, స్ట్రెచర్లు, టేబులళ్ళు, కుర్చీలు బ్యాంకు సిబ్బంది అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు ప్రభుత్వం వైద్య రంగానికి అత్యధికశాతం నిధులు మంజూరు చేస్తుందన్నారు. ప్రభుత్వ వైద్యంపట్ల ప్రజలు నమ్మకం ఉంచి ప్రతి అవసరానికి ప్రభుత్వ ఆసుపత్రులను ఆశ్రయించాలన్నారు. వైద్యులు, సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండి మెరుగైన సేవాలందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టరు తెర్లి జగన్మోహనరావు, డీపీఎంఓ రఘు, వైద్యాధికారులు క్రాంతి, కిరణ్మయి, మాధురి, తహసీల్దార్ జనార్దన రావు, ఎంపీడీఓ విజయలక్ష్మి, తెదేపా నాయకులు వేణుగోపాలనాయుడు, గొట్టాపు వెంకటనాయుడు,రామ్మోహన్ రావు, పాపినాయుడు, గౌరీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన వీరేష్‌దేవ్

విశాలాంధ్ర-కురుపాం : పార్వతీ పురం మన్యం కలెక్టర్ శ్యాంప్రసాద్‌ను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్ర దేవ్ మంగళవారం ఉదయం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా కురుపాం నియోజకవర్గంలో దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం చేసేందుకు సహకరించాలని కోరారు. జిల్లా పరిషత్ మాజీ వైస్‌చైర్మన్ గులిపల్లి సుదర్శన్, నంగి రెడ్డి మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలందించాలి

ఆశాడే కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ జగన్మోహనరావు

విశాలాంధ్ర-మక్కువ : మండలంలో ఆరోగ్య కార్యక్రమాలను పూర్తిస్థాయిలో నిర్వహించి, మెరుగైన వైద్య సేవలందించాలని డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ టి. జగన్మోహనరావు అన్నారు. ఈ మేరకు ఆయన డిపిఎంఓ డా. రఘుకుమార్‌తో కలిసి శంబర, మక్కువ, బలిజిపేట, అరసాడ పిహెచ్సీలు, సాలూరు పిపి యూనిట్‌లో నిర్వహించిన ఆశాడే కార్యక్రమాలను మంగళవారం సందర్శించారు. పలు ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష జరిపారు. ఆరోగ్య సమస్యలు ఎక్కువగా నమోదు అవుతున్న గ్రామాల్లో దృష్టి సారించాలని, అందుకు గల కారణాలపై సంబంధిత శాఖలతో సమన్వయం జరిపి నివారణకై చర్యలు చేపట్టాలన్నారు. పోషణ అభియాన్ కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించి శిశువులు, గర్భిణీలు పౌష్టికాహార లోపానికి గురికాకుండా కృషి చేయాలని ఆయన చెప్పారు. రక్త హీనతగా గుర్తించిన గర్భిణీలు, బాలింతలు, శిశువులు, కిశోర బాలికలు, మలేరియా, డెంగ్యూ తదితర సీజనల్ జ్వరాల వివరాల జాబితాను ఎప్పటికప్పుడు సిద్ధం చేస్తూ సత్వరమే చికిత్స అందించి వారి ఆరోగ్య స్థితి మెరుగుపడే వరకు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. మారుమూల గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో అవసరమైన మందులు, పరీక్షలు అందుబాటులో ఉంచి అక్కడ ప్రజలు వైద్యపరంగా ఎటువంటి అసౌకర్యానికి గురికాకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఆరోగ్య సమస్యలున్న వారిని క్షేత్ర స్థాయిలో త్వరగా గుర్తించడంలో ఆశ కార్యకర్తలు కీలకంగా ఉండాలన్నారు. ప్రతీ ఆరోగ్య కార్యక్రమం ఆవశ్యకతపై ప్రజల్లో అవగాహన పెంపొందించి అందరిని భాగస్వామ్యం చేస్తూ ప్రజల మెరుగైన ఆరోగ్యానికై కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్బిఎస్ కె ప్రోగ్రాం అధికారి డా. రఘు కుమార్, వైద్యాధికారులు డా.కిరణ్ కుమార్,డా.నిఖిల, డా.శశిధర్, డా.కిరణ్మయి, డా.మాధురి,డా. ప్రియాంక ,సూపర్వైజర్స్,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దారకొండలో ఘనంగా పౌష్టికాహార మహోత్సవములు

విశాలాంధ్ర-సీలేరు : జికేవీధి మండలం దారకొండలో ఘనంగా పౌష్టికాహారం మహోత్సవాలను దారకొండ సెంటర్లో ఆసుపత్రి సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్లు నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ చేస్తూ నినాదాలు చేశారు. అనంతరం వైద్య సిబ్బంది బీ.రాణి మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు వాళ్ల ఆకుకూరలు, పప్పుదినుసులు ఎక్కువగా తీసుకోవాలన్నారు. క్రమం తప్పకుండా ఆహార తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పోతురాజు, వైద్య సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణపై వాహనదారులు సహకారాన్ని అందించాలి: ఎస్ఐ రాజేష్

విశాలాంధ్ర-సీతానగరం : రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలు, వాహనదారులు సహకారాన్ని అందించాలని ఎస్ఐ రాజేష్ తెలిపారు. మంగళవారం మండలంలోని కాశాపేట కూడలి వద్ద జిల్లా ఎస్పీ మాధవరెడ్డి ఆదేశాల మేరకు అవగాహనను కల్పించారు. వాహనదారులు అన్నిరకాల ధృవీకరణ పత్రాలు కలిగి ఉండాలని, రోడ్డు నియమాలను పాటిస్తూ వాహనాలునడపాలని కోరారు. తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరారు. ప్రజలకు, ప్రయాణికుల సందేహాలను నివృత్తి చేశారు. ఈకార్యక్రమంలో ఏఎస్ఐ లంక శ్రీనివాసరావు, సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

సింగిల్ విండో సిస్టం ద్వారా అనుమతులు : పార్వతీపురం మన్యంజిల్లా ఎస్పీ మాధవరెడ్డి ఆదేశాల మేరకు వినాయకచవితి నవరాత్రి ఉత్సవాలకు సంబంధించి అనుమతులను సింగిల్ విండో సిస్టం ద్వారా అనుమతులు మంజూరు చేయబడునని ఎస్ఐ రాజేష్ తెలిపారు. నిర్దేశిత లింకు ద్వారా దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా చేస్తే రెవిన్యూ, పోలీస్ ,అగ్నిమాపక శాఖ, మున్సిపల్, కాలుష్య నియంత్రణ మండలి, విద్యుత్‌శాఖ అధికారులతో కూడిన సింగల్ విండో వ్యవస్థ ద్వారా నిర్దేశిత డబ్బులను చెల్లింపు తరువాత అనుమతులు ఇవ్వడం జరుగు తుందన్నారు. సింగిల్ విండో సిస్టం ద్వారా నిర్వాహకులకు క్యూఆర్ కోడ్ పంపించడం జరుగుతుందన్నారు. దీనిని గణేష్ ఉత్సవాలు వద్ద అతికించాలన్నారు. ఈసింగిల్ విండో సిస్టం ద్వారా నిమజ్జనం తేదీ, మరియు స్థలం ,విగ్రహంఎత్తు, మరియు నిర్వాహకుడి వివరాలు అన్నీ కలిపి మొత్తంసమాచారం ఒకేచోట నిక్షిప్తమై ఉంటుందన్నారు. వినాయక చవితి ఉత్సవ కార్యక్రమాలను నిర్వహించే ప్రజలు, యువత పోలీస్ వారు అందజేస్తున్న ఈగణేష్ ఉత్సవ అనుమతి లింకులను ఉపయోగించి తద్వారా సింగిల్ విండోస్ సిస్టంకు ఉపయోగించి గణేశ్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో చేసుకోవాలని ఆయన కోరారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఆశా వర్కర్లకు డా.సత్యారావు ఆదేశం

విశాలాంధ్ర-పెదబయలు : వర్షాకాలం కారణంగా ప్రబలుతున్న వైరల్ జ్వరాలు మలేరియా టైఫాయిడ్ డెంగ్యూ జ్వరాల గురించి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని వెంటనే తమకు సమాచారం అందించాలని డాక్టర్ సత్యారావు ఆశా వర్కర్లను ఆదేశించారు. మీరు సమాచారం ఇవ్వడం వలన వెంటనే మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయవచ్చని తెలిపారు మంగళవారం రుడకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటుచేసిన ఆశా వర్కర్లు సిహెచ్ డబ్ల్యుల సమావేశంలో డాక్టర్ సత్య రావు మాట్లాడుతూ గడ్డలు ఉధృతంగా ఉన్న గ్రామాలు రోడ్డు సదుపాయం లేని ప్రాంతాల నుండి గర్భిణీ స్త్రీలను కాన్పుకు రెండు వారాల ముందుగానే హాస్పిటల్ కు తరలించాలని ఆదేశించారు, అలాగే ఈనెల 9వ తారీఖున జరగబోయే గర్భిణీల దినోత్సవం అందరూ గర్భిణీలకు తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు, అలాగే ఈనెల 17 తేదీ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా ఒకటి నుండి 17 సంవత్సరాల పిల్లలందరికీ సంబంధిత మందులు ఇవ్వాలని అలాగే ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో సిహెచ్డబ్ల్యూలు ఏఎన్ఎంలు సూపర్వైజర్లు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

పోషణ మహా కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ప్రతి వ్యక్తి వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించుకోవచ్చు

ఆర్ వి నగర్ వైద్యాధికారిని సౌమ్య

విశాలాంధ్ర-చింతపల్లి : పోషణ మహా పేరిట అంగన్వాడీలు నిర్వహించే పౌష్టికాహార మాసోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆర్ వి నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి కే సౌమ్య అన్నారు. ఆ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అంగన్వాడీలు సిహెచ్ డబ్ల్యు లు ఆశాలతో కలిసి పోషకాహార మహొత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వైద్యాధికారిని సౌమ్య మాట్లాడుతూ పోషకాహారం ద్వారానే ప్రతి ఒక్కరిలో వ్యాధి నిరోధక శక్తి ఏర్పడుతుందన్నారు. గర్భం దాల్చిన నాటి నుండి ప్రతి గర్భిణీ పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా గర్భంలో గర్భస్థ శిశువుకు పెరుగుదల బాగుంటుందన్నారు. గర్భిణీకి ప్రసవం కూడా సుఖంగా జరిగే అవకాశం ఏర్పడుతుందన్నారు. జన్మించిన వెంటనే శిశువు తల్లి పాలు (ముర్రు పాలు) త్రాగడం వలన వ్యాధి నిరోధక శక్తి పెంపొందుతుందన్నారు. ఇటువంటి వాటిని దృష్టిలో ఉంచుకొని గ్రామాలలో సి హెచ్ డబ్ల్యు లు, ఆశాలు, అంగన్వాడీలతో సమన్వయం చేసుకొని పోషకాహార విశిష్టతపై గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు శిశువులకు తల్లిపాలు ఇవ్వడం ద్వారా కలిగే ఉపయోగాలపై గర్భిణీలు, బాలింతలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ డబ్ల్యూ లు, ఆశాలు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజ్మాతో పాటు మార్కెట్లో మంచి ధర పలికే విత్తనాలను సరఫరా చేయండి

కుడుము సారి సర్పంచ్ కాంతమ్మ వార్డు సభ్యుడు సింహాచలం సూచన

విశాలాంధ్ర-చింతపల్లి : రాజ్మాతోపాటు మార్కెట్లో మంచి ధర పలికే విత్తనాలను సరఫరా చేసి రైతులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని కుడుము సారి పంచాయతీ సర్పంచ్ బోండా కాంతమ్మ, వార్డు సభ్యుడు సింహాచలం అన్నారు. ఆ పంచాయతీ అగ్రికల్చర్ అసిస్టెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన విత్తనాల పంపిణీ కార్యక్రమానికి స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు పార్వతి, వైస్ సర్పంచ్ కోటి లతో కలిసి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారు రైతులకు రాజ్మా విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఎరుపు రాజ్మా విత్తనాలతో పాటు తెలుపు చిక్కుళ్ళ విత్తనాలు కూడా అందించేందుకు ప్రభుత్వం కృషి చేయాలన్నారు. మార్కెట్లో ప్రస్తుతం తెలుపు చిక్కుళ్ళకు మంచి ధర పలుకుతున్న నేపథ్యంలో వాటిని కూడా సరఫరా చేస్తే రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని వ్యవసాయ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తానని వెల్ఫేర్ అసిస్టెంట్ చెప్పినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శి, డిజిటల్ అసిస్టెంట్, వెల్ఫేర్ అసిస్టెంట్, పంచాయతీ వార్డు సభ్యులు ఎన్డీఏ కూటమి నాయకులు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

పందులు, పశువులు సంచరిస్తే కఠిన చర్యలు : కమిషనర్ శ్రీనివాస్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : పట్టణ ప్రధాన రహదారిలో పశువులు పందులు సంచరిస్తే కఠిన చర్యలు తీసుకోక తప్పదని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ హెచ్చరించారు. మంగళవారం కార్యాలయంలో పశువులు పందులు పెంపక యజమానులతో సమావేశం నిర్వ హించారు. పట్టణ మెయిన్ రోడ్లు మార్కెట్ రోడ్డు నందు పశువులు పందులు సంచారం వలన ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఇకపై సంచారం చేస్తే వాటి యాజమానులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఇప్పటికే సచివాలయ శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంట్ సెక్రెటరీలు సంబంధిత యాజమానులకు నోటీసులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. సంబంధిత సెక్రటరీలు పర్యవేక్షణ చేసి సదరు విషయాన్ని బేఖాతరు చేసిన యజమానులకు అపరాధ రుసుమును విధించవలసిందిగా కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ మురళి, శానిటేషన్ సెక్రెటరీలు, శానిటేషన్ మేస్త్రిలు, పట్టణ పశువులు పందుల యాజమానులు పాల్గొన్నారు. అనంతరం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గృహ నిర్మాణ కార్యదర్శులతో అధికారులతో సమావేశం నిర్వహించారు.మున్సిపాలిటీలో గృహ నిర్మాణాలు ఏఏ స్థాయిలో ఉన్నవి పరిశీలించాలన్నారు.

భవిష్యత్తులో మరిన్ని ఉద్యోగ మేలాలు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : రానున్న రోజుల్లో నిరుద్యోగ యువత కోసం మరిన్ని ఉద్యోగమేళాలను

నిర్వహించడం జరుగుతుందని స్థానిక శాసనసభ్యులు విజయచంద్ర అన్నారు. మంగళవారం శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనలో భాగంగా మినీ జాబ్ మేళ నిర్వహించారు. ఈ జాబ్ మేళాకి 205మంది ఇంటర్వ్యూలకు హాజరుకాగా అందులో 89 మంది ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్డీఏ గవర్నమెంట్ నిరుద్యోగ యువత యువకులు కోసం మరిన్ని జాబ్ మేళాలు నిర్వహించటం జరుగుతుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.శ్రీ వేంకటేశ్వర గవ్నమెంట్ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సీ.హెచ్.చలపతి రావు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇలాంటి కార్యక్రమాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ వారి సహకారంతో మరిన్ని నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి యూ.సాయికుమార్ మాట్లాడుతూ ఇలాంటి అవకాశాలని నిరుద్యోగా యువత అందిపుచ్చుకుని ఉన్నతా శిఖరాలు అదిరోహించాలని అన్నారు. డిపిఆర్ఓ ఎల్.రమేష్ మాట్లాడుతూ ఏపీ ఎస్ ఎస్ డిసి వారు నిర్వహించే ఇలాంటి మేళాలు పార్వతీపురం మన్యం యువతి యువకులు ఉద్యోగం పొంది మంచి భవిష్యత్తుని అందిపుచ్చుకోవాలని కోరారు.

సంకల్పం మంచిదైతే ప్రకృతి కూడా తలొగ్గుతుంది

విద్యార్థులలో నైపుణ్యాన్ని వెలికి తీయడమే క్రీడలు, సాంస్కృతిక, వకృత్వ పోటీల లక్ష్యం
ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యురాలు డాక్టర్ విజయభారతి

విశాలాంధ్ర-చింతపల్లి : సంకల్పం మంచిదైతే ప్రకృతి కూడా తలొగ్గుతుందని తాను నమ్ముతానని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యురాలు డాక్టర్ ఎం విజయ భారతి అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం ఉద్యోగ సంఘాలు, కూటమి నాయకులు, పాత్రికేయులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత నెల 29 న తమ కళాశాలలో జాతీయ స్పోర్ట్స్ డే నిర్వహించడం జరిగిందన్నారు. గడచిన పది రోజులుగా అల్పపీడన ప్రభావంతో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నప్పటికీ 29వ తేదీన ఏర్పాటు చేసిన స్పోర్ట్స్‌డేకు ఎటువంటి ఆటంకం కలిగించకుండా వరుణుడు కూడా సహకరించాడని చిరుజల్లులతో వాతావరణాన్ని చల్లబరిచి కార్యక్రమాన్ని ఉత్సాహభరితమైన వాతావరణంలో నిర్వహించు కునేందుకు అవకాశం కలిగిందన్నారు. అనేక సమస్యలతో సతమతమవుతున్న కళాశాలకు నూతన రూపు తీసుకురావాలనే సత్సంకల్పంతో ముందుగా అధ్యాపకులు, విద్యార్థులతో కలసి కళాశాల రక్షణకు కంచె ఏర్పాటు చేసేందుకు తాత్కాలిక చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. అదే క్రమంలో కళాశాల ఆవరణలో మా కి నామ్ పే ఏక్ పేడ్ (అమ్మ పేరుతో ఒక మొక్క) అనే పేరిట మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ఉపాధి హామీ పథకం ఏపీఓ లక్ష్మీనారాయణమూర్తి మొక్కలు సమకూర్చి సహకరించారన్నారు. కళాశాల విద్యార్థులంతా సమైక్యంగా కళాశాల గదులను రూపుదిద్దుకున్నారన్నారు. అధ్యాపకులంతా సమిష్టి కృషితో తన ఆలోచనలను పాటించి కళాశాల అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తున్నారు అన్నారు. కళాశాల స్వీపర్ నుంచి ప్రతి ఒక్కరూ కళాశాల అభివృద్ధికి పాటుపడుతున్నా రన్నారు. ఈ క్రమంలోనే అన్ని వర్గాల ప్రజల సహకారంతో స్పోర్ట్స్ డే ను ఈ కళాశాలలో ఎటువంటి ఆటంకాలు కలగకుండా నిర్వహించుకోవడం జరిగిందన్నారు. కళాశాల విద్యార్థిని, విద్యార్థులలో విద్యతో పాటు వారిలో నిగూడంగా దాగివున్న స్కిల్స్ ను వెలికి తీసేందుకే క్రీడలు, సాంస్కృతిక, వకృత్వ తదితర పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కొంతమంది ఇటువంటి కార్యక్రమాలను స్వాగతించే స్థితిలో ఉండరని, దాని వలననే ఆటలే తప్ప పాటలు బోధించడం లేదనే తప్పుడు ప్రచారం జరగడం సహజమన్నారు. పాఠశాలలు, కళాశాలలో తరతరాలుగా క్రీడలు, సాంస్కృతిక, వకృత్వ తదితర పోటీలు నిర్వహిస్తూనే విద్యను బోధించడం అందరికీ తెలిసిన విషయమే అన్నారు. గతానికి భిన్నంగా విద్యార్థులలో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించేందుకు చేస్తున్న కృషిని ప్రతి ఒక్కరూ స్వాగతించాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. ఈ ప్రాంతంలో విద్యార్థులు నైపుణ్యం కలిగిన వారన్నారు. సాన బడితే ప్రతి రంగంలోనూ ఈ ప్రాంత విద్యార్థులు రాణించగలరన్నారు. మునుపెన్నడూ లేనివిధంగా ఈ కళాశాలలో విద్యనభ్యసించిన ఈ ప్రాంతానికి చెందిన లంబసింగి యువకుడు సబ్ ఇన్స్పెక్టర్ గా ఎంపిక కావడం తమకెంతో గర్వకారణం అన్నారు. మంచి ఆలోచనలతో అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది అనే తారతమ్యం లేకుండా అందరితో కలిసి పనిచేయడమే తనకు ఇష్టం అన్నారు. ఈ కళాశాల నుంచి విద్యార్థులు అందరినీ ఉన్నత చదువులతో మంచి స్థాయికి తీసుకురావాలన్నదే తన కోరిక అన్నారు. ఈ క్రమంలో మన్యప్రాంత విద్యార్థులను మైదాన ప్రాంతంలోని అనేక ప్రాంతాల విశిష్టతను తెలుసుకునేందుకు హైదరాబాద్ తదితర ప్రాంతాలకు తీసుకువెళ్లి వారిలో చైతన్యం కలిగించేందుకు కృషి చేయాలని సంకల్పిస్తున్నానన్నారు. అందరి సహకారం ఉంటే అది కూడా సాధ్యమవుతుందన్నారు. సంకల్పం మంచిదైతే ప్రకృతి కూడా సహకరిస్తుందని స్పోర్ట్స్ డే రోజే రుజువైందన్నారు. లక్ష్యం నిర్ణయించుకుని ముందుకు సాగితే ఎంతటి కష్టతరమైన పనైనా సుసాధ్యం అవుతుందని తాను నమ్ముతానన్నారు. ఈ సందర్భంగా ఆత్మీయ సమావేశానికి విచ్చేసిన ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, ఎన్డీఏ కూటమి నాయకులు, పాత్రికేయ సోదరులు ప్రసంగించి తమ అభిప్రాయాలను పంచుకున్నారు. అనంతరం ఉద్యోగ సంఘ ప్రతినిధులు కళాశాల ప్రధానాచార్యురాలు డాక్టర్ ఎం.విజయ భారతిని దుశ్శాలులతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతుల డిమాండ్ల మేరకు వ్యవసాయంపై చేసిన నల్ల చట్టాలను రద్దుపరచాలి

విశాలాంధ్ర-పాలకొండ : అభ్యుదయ రైతు ఖండాపు ప్రసాదరావు రైతుల డిమాండ్ల సాధన కోసం శంభూ సరిహద్దు వద్ద రైతులు చేస్తున్న నిరసనలో భాగంగా భారత్ రెజ్లర్ దినేష్ ఫోగాట్ పాల్గొని మద్దతు తెలపడం హర్షణీయమని అభ్యుదయ రైతు ఖండాపు ప్రసాదరావు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అంతేకాక రైతులు ఇక్కడ కూర్చుని 200 రోజులు అయింది.వాళ్ళంతా ఈదేశ పౌరులే. రైతులే దేశాన్ని నడిపిస్తున్నారు. రైతులు లేకుండా ఏది సాధ్యం కాదు. ప్రభుత్వం వెంటనే రైతుల డిమాండ్లను నెరవేర్చాలి. రైతులు రోడ్డుపై కూర్చుంటే దేశం అభివృద్ధి చెందదని తెలిపారు.రైతులకు అన్నీ రకాల పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలి.డిల్లీలో కేంద్ర క్రీడల శాఖ మంత్రి ఎంపీ బ్రిజ్ భూషణ్ లైంగిక వేధింపులు నిర్ధారణ అయిన కేంద్రం చర్యలు తీసుకోనకపోవడంతో మహిళా మల్లయోధులందరూ తమకు నిరసన గా తమకు వచ్చిన బంగారు పథకాలను గంగా నదిలో నిమజ్జనం చేయడానికి పూనుకున్నప్పుడు రైతులు సంపూర్ణ మద్దతు ఇచ్చి కేంద్రంతో చర్చిస్తామని రైతు నాయకుడు తికాయత్,వారిని ఆపి కేంద్రంతో చర్చించారని న్యాయం కోసం అన్నదాతలు పోరాటం చేస్తున్నారని అన్నారు. రైతులే దేశానికి వెన్నుముకని, రైతులు లేకుండా ఇది సాధ్యం కాదని, ఆకలి తీర్చేది రైతులేనని ప్రసాద్ రావు తెలిపారు. కనీస మద్దతు ధర కోసం చట్టపరమైన హామీని డిమాండ్ చేస్తూ రైతులు చేస్తున్న నిరసన ఆగష్టు 31 తేదీ నాటికి 200 రోజులకు చేరుకుంది అని ఆయన గుర్తు చేశారు. హామీలు నెరవేర్చని మోదీ 2020 ఆగస్టు 9 నుండి డిసెంబర్ 11 వరకు 400 రైతు సంఘాలు కేంద్రం ప్రవేశపెట్టిన మూడు నల్ల చట్టాలను వ్యతిరేకంగా పోరాటం చేశారు. ఈ పోరాటంలో 500 మంది రైతులు మరణించారు. కేంద్ర రక్షణ సహాయ మంత్రి అజయ్ మిశ్రా కుమారుడు అశుతోష్ మిశ్రా లఖీంపూర్ ఖేరీ లో నిరసన చేస్తున్న రైతులపై కార్ తో కుమ్మించి నలుగురు రైతులను బలి తీసుకున్నారు. దీని పై చర్య తీసుకోవాలని రైతులు ఆందోళన చేస్తే తూ తు మంత్రంగా అరెస్టు చేసి బెయిల్ పై విడుదల చేశారు. రైతుల పోరాటానికి భయపడి ప్రధాని మోదీ రైతులకు క్షమాపణ చెప్పి తాము ప్రవేశ పెట్టిన మూడు నల్ల చట్టాలను వెనక్కి తీసుకుంటామని చెప్పడంతో అందకు రైతులు అంగీకరించారు. ఒక సంవత్సరం అయినా నేటి వరకు యెటువంటి చర్యలు తీసుకోలేదు. రైతులు 2021 ఫిబ్రవరి 12న కేంద్ర మంత్రులతో చర్చలు జరిపినా ఫలితం లేక పోవడంతో ఉద్యమానికి పిలుపు నిచ్చారు. దీంతో భాస్పవాయువు, గోలాలూ, జల ఫిరంగులను, డ్రోను లను ప్రయోగించడంతో ఈ ఘటనలో పలువురు రైతులే కాక ఇండియా టుడే మీడియా ప్రతినిధి సచ్చేంద్ర యోగి కి గోలి తగిలి కంటికి గాయం అయింది. ఇందుకు ప్రతీకగా శంభు సరిహద్దులు లో రైతులు నిరసన చేస్తున్న దానికి భారత మహిళా రెజ్లర్ వినేష్ ఫోగత్ మద్దతు తెలిపారు. భారతదేశానికి పథకాలు సాధించిన మహిళా రెజ్లర్లు మద్దతు రైతులకు తెలుపుతూ ఉంటే ముఖానికి రంగు వేసుకున్న కంగనా రావునత్ అనే నటి హవా భావాలను ప్రదర్శించి కోట్లాది రూపాయలు హారితోషకం తీసుకున్న ఆమెకు, రైతులు చేస్తున్న నిరసనలులో పాల్గొన్న వారిని పైడ్ ఆర్టిస్టులని అనడం బాధాకరం. భారతదేశంలో రైతులు చేస్తున్న ఆందోళన బంగ్లాదేశ్ నిరసనలతో పోల్చడం, ప్రధాని మోదీ కట్టడి చేసి ఉంటే బంగ్లాదేశ్ తరహాలో అశాంతి నెలకొనేదని అశాంతికి విదేశీ కుట్రలు పన్నాయని, దేశం కుక్కలు పాలైన రైతు సంఘాలకు ఏమీ పట్టదని అనడం చాలా సిగ్గు చేటు. సినీ నటి కంగనా రావునత్ నటన ద్వారా ధనము, అహంకారంతో గౌరవ్ ఎంపీ స్థానానికి ఆమె కనీస గౌరవం ఇవ్వలేదని, ఇదే ఆమె పతనానికి పరాకాష్ట అని అన్నారు. ఎమర్జెన్సీ సినిమాలో సిక్కులను తీవ్రవాదులతో పోల్చారని ఆ సినిమాను నిషేధించాలని సిక్కు సమాజ్ ప్రతినిధులుకు క్షమాపణ చెప్పాలని, భారతీయ జనతా పార్టీ నుండి సినీనటి కంగనాను సస్పెండ్ చేసి, పార్లమెంట్ సభ్యురాలి పదవికి రాజీనామ చేయించి భారత దేశ ప్రతిస్టా ను కాపాడాలని ప్రసాదరావు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కంగనా స్వరం మార్చుకోవాలని, రైతులకు క్షమాపణలు చెప్పాలని ఖండపు ప్రసాద రావు చెప్పారు.

విద్యార్థులకు పోషకాలతో కూడిన ఆహారం అందించాలి

విశాలాంధ్ర-పార్వతీపురం : పాఠశాలలలో పోషకాలతో కూడిన, పిల్లలు యిష్టపడే రుచికరమైన మెనూ అందించాలని జిల్లా కలెక్టరు ఎ.శ్యామ్‌ప్రసాద్ తెలిపారు. డొక్కాసీతమ్మ మద్యాహ్న బడి భోజన పథకంలో విద్యార్థులకు అందిస్తున్న మెనూపై జిల్లా స్థాయి అవగాహన కార్యక్రమం కలెక్టరు అధ్యక్షతన మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసారు. ఈ అవగాహన కార్యక్రమంలో పాఠశాల మేనేజ్మెంటు కమిటీలు, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, మధ్యాహ్నభోజన వర్కర్లు, విద్యార్థులు పాల్గొని ప్రస్తుతం అందిస్తున్న మెనూ, దానిలో తీసుకురావలసిన మార్పులపై చర్చించి పాఠశాల మేనేజ్మెంటు కమిటీలు, విద్యార్థుల అభిప్రాయానికి అనుగుణంగా మెనూలో కొన్ని మార్పులు చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూమద్యాహ్న బడిభోజన పథకంలో విద్యార్థులకు అందిస్తున్న మెనూలో జిల్లా స్థాయిలో స్థానిక ఆహారపు అలవాట్లకు, విద్యార్థుల అభిరుచులకు అనుగుణంగా మార్పులు చేసుకొనుటకు ప్రభుత్వం వీలు కల్పించిందని తెలిపారు. విద్యార్థులకు అందించే ఆహారంలో పోషకవిలువలు కోల్పోకుండా విద్యార్థులు ఇష్టపడేలా రుచికరంగా తయారు చేయాలని తెలిపారు. ఆకుకూరలు ఆహారంలో తప్పని సరిగా భాగం చేయాలన్నారు. సాంప్రదాయ బోజనం పట్ల విద్యార్థులు యిష్టం పెంచుకొనేలా ఆహారాన్ని రుచికరంగా తయారు చేయాలని మద్యాహ్న బోజన నిర్వహకులకు సూచించారు. పోషకాలు కోల్పోకుండా రుచి కరంగా వంటలు చేయుటలో మద్యాహ్న బోజన నిర్వహకులకు అవగాహన, శిక్షణ అందించాలని తెలిపారు. ఆకుకూరలు, కాయగూరలు కొరకు ప్రతి పాఠశాలలో మనబడి-మనతోట సిద్ధంచేయాలని, ఇప్పటికే చాలా పాఠశాలలకు విత్తనాలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి పాఠశాల, అంగన్ వాడి సెంటర్లతో తప్పనిసరిగా న్యూట్రిషన్ గార్డిన్ పెంచాలని తెలిపారు. జాతీయ పోషకాహార వారోత్సవాలు నిర్వహిస్తున్నామని గర్భిణిలు, బాలికలలో పోషకాలు, రక్తహీనత లోపం లేకుండా ఆహారం తీసుకొనేలా అవగాహన, ప్రచారం నిర్వహించాలని ఐ.సి.డి.ఎస్. అధికారు లకు సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి జి. పగడాలమ్మ, జిల్లా ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి ఎం.ఎన్ రాణి, పాఠశాల మేనేజ్మెంటు కమిటీలు, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, మద్యాహ్నబోజన వర్కర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

సిహెచ్‌డబ్ల్యులను ఆశా కార్యకర్తలుగా గుర్తించాలి

ఆశా కార్యకర్తలతో సమానంగా సిహెచ్‌డబ్ల్యూలకు వేతనాలు పెంచాలి
సిహెచ్‌డబ్ల్యుల సంఘం అల్లూరి జిల్లా అధ్యక్షురాలు పద్మ

విశాలాంధ్ర-చింతపల్లి : సిహెచ్‌డబ్ల్యూలను ఆశాలుగా గుర్తించడంతోపాటు వారితో సమానంగా వేతనాలు పెంచాలని సిహెచ్ డబ్ల్యూల సంఘం అల్లూరి జిల్లా అధ్యక్షురాలు కే పద్మ అన్నారు. సిహెచ్‌డబ్ల్యూలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఆర్ వి నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని, సిహెచ్‌డబ్ల్యులు, ఆశలు, అంగన్వాడీ కార్యకర్తలతో కలసి మంగళవారం ఆమె ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్యం క్షేత్రస్థాయిలో ఆశాలు, అంగన్వాడీలతో సమన్వయం చేసుకుంటూ గ్రామంలో ఏ సమస్య వచ్చినా సిహెచ్‌డబ్ల్యులు ముందుంటున్నా మన్నారు. ఏశాఖ అధికారి వచ్చిన సిహెచ్‌డబ్ల్యూల ద్వారానే ఆ గ్రామాలలో ఉన్నటువంటి పరిస్థితులను తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. అటువంటి సిహెచ్‌డబ్ల్యుల వేతనం నెలకు 4వేల రూపాయలే కావడం వలన అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. ఆశా కార్యకర్తలతో పాటు సమానంగా పనిచేస్తున్న తమకు, ఆశా కార్యకర్తల వేతనాలలో వ్యత్యాసం ఉందన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్న డిమాండ్‌తో ఈరోజు ఈ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 9న ప్రభుత్వంతో ఏపీ ఆశా వర్కర్స్ (సిఐటియు) రాష్ట్ర ప్రతినిధి వర్గంతో జరిపిన చర్చలలో కుదిరిన ఒప్పంద జీవోలు, సర్క్యులర్ వెంటనే విడుదల చేయాలని, మన్య ప్రాంతంలో పనిచేస్తున్న ఆశాలకు ఐటీడీఏ ద్వారానే రికార్డులు ఇవ్వాలని, 66 రోజుల దీక్షలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, రిఫరల్ కేసులతో వెళ్లిన సిహెచ్‌డబ్ల్యూలు, ఆశలకు టిఏ, డిఏలు వర్తింపచేయాలని, 60 ఏళ్లు నిండిన సిహెచ్‌డబ్ల్యూలు, ఆశాలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ పొందేలా జీవోలు విడుదల చేయాలని ఈ సందర్భంగా ఆమె డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సహసర సిహెచ్ డబ్ల్యూ లు, ఆశా కార్యకర్తలతో కలిసి ఆర్‌వి నగర్ వైద్యాధికారిని కే.సౌమ్యకు అందజేశారు. ఈ కార్యక్రమాలలో అధిక సంఖ్యలో సిహెచ్ డబ్ల్యూ లు, ఆశాలు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

అవగాహన కార్యక్రమాల ద్వారానే ప్రాణాంతక వైరస్‌లో నడి రక్షణ

ప్రాణాంతక హెచ్ఐవి వైరస్ నుండి ప్రతి బిడ్డకు రక్షణ కల్పించాలన్నదే చైల్డ్ ఫండ్ ఇండియా సదుద్దేశం

ఆర్ వి నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని సౌమ్య

విశాలాంధ్ర-చింతపల్లి : ప్రాణాంతక హెచ్ఐవి వైరస్ బారి నుండి ప్రతి గర్భస్థ బిడ్డకు రక్షణ కల్పించాలన్నదే చైల్డ్ ఫండ్ ఇండియా యొక్క సదుద్దేశమని ఆర్ వి నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని కే సౌమ్య అన్నారు. ఆర్ వి నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మంగళవారం చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ పి పార్వతి, డి ఆర్ పి ఎస్ గోవిందరావుల ఆధ్వర్యంలో "" మీకు తెలుసా" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వైద్యులు సౌమ్య, రాజా రవీంద్రనాథ్ చౌదరి లు మాట్లాడుతూ హెచ్ఐవి వైరస్ ద్వారా సంక్రమించే వ్యాధిని నిర్మూలించేందుకు, హెచ్ఐవి కలిగిన వ్యక్తుల ద్వారా ఇతరులకు, గర్భస్థ పిండాలకు ఆ వైరస్ సోకకుండా చైల్డ్ ఫండ్ ఇండియా చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. లింక్ వర్కర్ పి పార్వతి మాట్లాడుతూ ప్రతి మహిళ గర్భం దాల్చిన వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించుకునే క్రమంలో హెచ్ఐవి పరీక్ష కూడా చేయించుకోవాలన్నారు. ఈ వైద్య పరీక్ష ద్వారా ఆ గర్భిణికి హెచ్ఐవి వైరస్ ఉన్నది, లేనిది తెలిసే అవకాశం ఉందన్నారు. గర్భిణీకి వైరస్ ఉన్నట్లయితే గర్భస్థ బిడ్డకు ఆ వ్యాధి సోకే అవకాశం లేకపోలేదన్నారు. ముందుగానే తెలుసుకోవడం వలన గర్భస్థ బిడ్డలను ఆ వైరస్ నుంచి రక్షించుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఈఓ జాన్సన్, ఎంపిహెచ్ఎస్(ఎఫ్) శాంతామని, ఎంఎల్‌హెచ్‌పిలు ఈ. లక్ష్మి, ఆర్ శ్రీవాణి, ఎం పావని, ఎంపిహెచ్ఏలు ఎస్.వరలక్ష్మి, పి.కుమారి, లక్ష్మమ్మ డివి రమణమ్మ, ఎంపీహెచ్ఏలు ప్రకాష్, లక్ష్మణ్, అధిక సంఖ్యలో ఆశాలు, అంగన్వాడీలు, సిహెచ్డబ్ల్యూలు పాల్గొన్నారు.

సహాయక చర్యలకు తరలివెళ్లిన సిబ్బంది

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ఇటీవల కురిసిన వర్షాలకు విజయవాడనగరం వరదతో ముంచెత్తిందని విజయవాడ నగరంలో సహాయక చర్యలు చేపట్టేందుకు సిబ్బందిని పంపించమని ప్రభుత్వ ఆదేశాలు రావడంతో పార్వతీపురం మున్సిపాలిటీ నుంచి 20 మంది పారిశుద్ధ్య కార్మికులను, పారిశుధ్య కార్యదర్శిలను మేస్త్రీలను పంపడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ కె.శ్రీనివాస్ తెలిపారు. సిబ్బంది మంగళవారం రాత్రి పార్వతీపురం బయలుదేరి బుధవారం ఉదయం విజయవాడ చేరుకుంటారన్నారు.

ఉపాధ్యాయుల పనితీరు బేష్

రహదారి మరమ్మత్తులో యువకులతో కలిసి శ్రమదానం చేసిన జడ్పిటిసి బాలయ్య

విశాలాంధ్ర-చింతపల్లి : మండలంలోని కొత్తపాలెం పంచాయతీలో మంగళవారం పర్యటించిన జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య ముందుగా భీమసింగి ప్రభుత్వం పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయుల పనితీరు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తరువాత కప్పల గ్రామం సందర్శించి అంగన్వాడీ కేంద్రం పరిశీలించి విధ్యార్థుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీలకు సరఫరా చేసే రోడ్లను పరిశీలించారు. గ్రుడ్లు తీసుకునేటప్పుడే అంగన్వాడీలు నాణ్యమైన గ్రుడ్లను తీసుకోవాలని సూచించారు. అధిక వర్షాలకు అంగన్వాడీ భవనం పూర్తిగా కారిపోతుందనీ అంగన్వాడీ కార్యకర్త ఆయన దృష్టికి తీసుకురాగా తనకు కేటాయించిన నిధులతో మరమ్మత్తులు చేయిస్తానని హామీ ఇచ్చారు. అధిక వర్షాలు వలన రహదారిలో కల్వర్టు కొట్టుకు పోయిన చోట యువకులతో కలిసి శ్రమదానం చేసారు. ఆటోలు, బైక్‌లు నడిచే విధంగా తాత్కాలికంగా రహదారిపై మట్టి పోశారు. కల్వర్టు విషయం కలెక్టర్, ఐటిడిఏ పిఓల దృష్టికి తీసుకువెళ్ళి నిర్మాణానికి కృషి చేస్తానని చెప్పారు. ఈకార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు వనగల బెన్నిబాబు, బూసరి కృష్ణారావు, షేక్ నాగూరు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మైనర్స్ వాహనాలు నడిపితే చర్యలు

విశాలాంధ్ర-సీతంపేట : మైనర్స్ వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామని సబ్ ఇన్స్పెక్టర్ జగదీష్ నాయుడు మంగళవారం సీతంపేటలో వాహనదారులకు అవగాహన కల్పించారు. డ్రైవింగ్ లైసెన్స్ కలిగినవారే వాహనాలు నడపాలని, మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకు కావద్దని తెలిపారు. గంజాయి, గుడుంబా అమ్మకాలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

గోముకి రిజర్వేయర్ నుండి 500 క్యూసెక్కుల నీరు విడుదల

విశాలాంధ్ర-మక్కువ : మండలంలో గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకుగాను గోముకి రిజర్వేయర్‌లో వరద నీరు వచ్చి చేరుకోవడంతో 500 క్యూసెక్కులు నీటిని ఇరిగేషన్ అధికారులు మంగళవారం విడిచిపెట్టారు. వాటి దృశ్య మక్కువ తాసిల్దార్ షేక్ ఇబ్రహీం కవిరిపల్లి కాజు వే వద్దకు చేరుకొని వరద నీరు వంతెన పైనుంచి ప్రవహిస్తుంది కావున పరిసర గ్రామాలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది అని గ్రామాల్లో దండోరా వేయించితిరి చుట్టుపక్క ప్రజల్ని అప్రమత్తంగా ఉండాలని లోతట్టు ప్రాంత ప్రజలను సురక్ష ప్రాంతాలకు తరలించాలని మక్కువ ఎమ్మార్వో షేక్ ఇబ్రహీం అన్నారు.

వరద శానిటేషన్ నిధులు ఏమయ్యాయి..?

- గత నెలలో వరదలకు శానిటేషన్ కోసం నిధులు వచ్చాయి?
- వచ్చిన నిధులు లెక్కెంత?
- సర్పంచులకు కూడా తెలియకుండా మేనేజ్ చేసారా?

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : వరద శానిటేషన్ నిధులు ఏమయ్యాయి? ఏం చేశారు? ఎంతనిధులు వచ్చాయని ఏం.పి.పి కారం లక్ష్మి అన్నారు. మంగళవారం మండల అభివృద్ధి కార్యాలయం అమె ఛాంబర్‌లో సర్పంచ్‌లతో ఆమె సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గోదావరి వరదలు వచ్చి విలీన ముంపు మండలాలు ప్రజలునానా అవస్థలు పడుతున్నారని గుర్తించి ప్రభుత్వం ఆ దిశగా వారి శానిటేషన్ నిమితం కొంత నిధులు మంజూరు చేసిందని. ఈ నిధులు అప్పటి పరిస్థితులకు అనుగుణంగా డైరెక్ట్‌గా పంచాయితి కార్యదర్శికి క్యాష్ రూపంలో అందజేశారని సొమ్ములు అయితే కార్యదర్శి చేతికి వచ్చాయి క ఎక్కడ అవి ఖర్చు చేసారు అనేదిమాత్రం తేలడం లేదన్నారు. గత నెలలో వరదలకు శానిటేషన్ కోసం నిధులు వచ్చాయిఅని ఇప్పుడు సర్వసభ్య సమావేశంలో ఆ విషయం చెప్పడమేమిటని ఆమె అన్నారు. వరదలు అయిపోయిన తరువాత ఇప్పుడు శానిటేషన్ నిధులు గురించి చెప్పడం విడ్డూరంగా ఉందని వచ్చిన నిధులు లేక్కెంత ? అని ఆమె అన్నారు. సర్పంచులకు తెలియకుండా అంతా శానిటేషన్ నిధులు వ్యవహారం నడిపించారని, ఎవరికి తెలియకుండా మేనేజ్ చేసారాని నిధులు ఖర్చు లెక్క చెప్పకపోవడం వెనుక అంతర్యం ఏమిటి? అనిఆమె పత్రిక ముఖంగా ప్రశ్నించారు. పంచాయితీ కార్యదర్శులు అందరూ ఏకమై వచ్చిన నిధులు పంచుకొని సర్పంచులకు సైతం తెలియకుండా మొత్తం నడిపించారా? అని ఆమె అన్నారు. అసలు పంచాయతీలో నిధులు ఖర్చు చేయాల్సిన విషయం స్థానిక సర్పంచ్ లకు కూడా చెప్పరా? అని అంతా కార్యదర్శులు ఇష్టానుసారంగా వ్యవహరించి నిధులు స్వాహా చేసినట్లు ఆమె మండిపడ్డారు. అసలు నిధులు వచ్చిన విషయం ఇప్పటికీ మండల అభివృద్ధి అధికారికి సైతం తెలియలేదని ఇంత గోప్యంగా ఉంచటంపై అంతరార్థం ఏమిటని ఆమె అన్నారు. దొరికిన కాడికి దోచేయొచ్చు అనే చందాగా కార్యదర్శులు వ్యవహరించి గోదావరి వరదలకు వచ్చిన శానిటేషన్ నిధులను పంచుకున్నారా? అని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెదమట్టపల్లి ఎంపీటీసీ పూనం ప్రదీప్, రామవరం సర్పంచ్ కారం బుచ్చమ్మ, పెద్దమట్టపల్లి సర్పంచ్ శెట్టి లక్ష్మి, ములకనపల్లి సర్పంచ్ సవలం మారయ్య, రేఖాపల్లి సర్పంచ్ పూనం సరోజిని, శ్రీరామ్ గిరి సర్పంచ్ పులి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎంబీబీఎస్‌లో సత్తా చాటిన గిరిజన ముద్దుబిడ్డ : పలువురు హర్షం

విశాలాంధ్ర-అనంతగిరి : గిరిజన సామాన్య పేద కుటుంబానికి జన్మించిన ఆణిముత్యం ముద్దుబిడ్డ విద్య రంగంలో అడుగున సత్తా చాటుతూ తనదైన శైలితో ముందడుగు వేస్తూ ఉన్నత స్థాయి శిఖరాలలో ఆరోదించలన లక్ష్యంతో పట్టుబడుతూ ఎంబిబిఎస్ సిటీ సాధించుకున్న ఘనత గిరిజన విద్యార్థులకు దక్కిందక్కిన ఘనత వివరాల్లోకి వెళితే అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం, పంచాయతీ పరిధి బొడ్డచెట్టు కాలనీకి చెందిన బోనయిన. శ్రీవల్లి, తండ్రి భీమన్న ఏపీఎండీసీ చపస్దలో ఉద్యోగి అయితే శ్రిరివల్లి ఉన్నతస్థాయి చదువు చదివించిన లక్ష్యంతో తల్లితండ్రులు ఒకటవ తరగతి నుండి ఇంటర్మీడియట్‌పై చధువులు మైదాన ప్రాంతంలోనే కొనసాగించారు. అనంతరం నీట్ పరీక్షలో కూడా సత్త సాటి మొదటి స్థానంలో నిలుచోన్న ఘనత శ్రివల్లికి దక్కింది. అయితే రెండవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు ఏ ఎంజి, భీమిలి వైజాగ్, చదివిన అనంతరం 8వ తరగతి నుండి 10వ, తరగతి ద్వారక తిరుమల తాడిచర్ల పశ్చిమగోదావరి జిల్లాలో చదివి 600 మార్కులకు గాను 592 మార్కులు సాధించింది, అనంతరం ఇంటర్మీడియట్ తగరపువలస చసి కాలేజ్ వైజాగ్ లో చదివి 1000 మార్కులకు గాను 986 మార్కులు సాధించింది, అలాగే హైదరాబాద్ బీబీ నగర్‌లో జరిగిన నీట్ పరీక్షలో 720 మార్కులకుగాను 638 మార్కులు సాధించి ఎంబీబీఎస్ సీటును సత్తాసాట్టిన గిరిజన ముద్దుబిడ్డ కు పలువురు హర్ష వ్యక్తం చేశారు. శ్రీవల్లి కు పలువురు హర్షం. గిరిజన ప్రాంతం నుండి ఉన్నత చదువులు చదివి నీట్ పరీక్షలో విజయం సాధించి ఎంబీబీఎస్ సీటు సాధించుకున్న జోయిన, శ్రీవల్లికు తల్లితండ్రులకు పలువురు మండల వాసులు అభినందనలు తెలుపుతూ హర్ష వ్యక్తం చేశారు పదో తరగతి నుండి పై చదువుల వరకు అత్యధిక మెజారిటీతో మార్కులు సాధించి ఉన్నత స్థాయి శిఖరానికి ఆరోదించడంతో అభినందనలు తెలిపారు మరింత స్థాయికి ఎదగాలని పలువురు కోరారు.

శిశువులు, గర్భిణీలు పౌష్టికాహార లోపానికి గురికారాదు

విశాలాంధ్ర-సాలూరు : ఆరోగ్య కార్యక్రమాలను పూర్తిస్థాయిలో నిర్వహించి, మెరుగైన వైద్య సేవలందించాలని డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ టి.జగన్మోహనరావు అన్నారు. ఈ మేరకు ఆయన డిపిఎంఓ డా. రఘుకుమార్ తో కలిసి శంబర, మక్కువ, బలిజిపేట, అరసాడ పిహెచ్సీలు, సాలూరు పిపి యూనిట్‌లో నిర్వహించిన ఆశా డే కార్యక్రమాలను మంగళవారం సందర్శించారు. పలు ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష జరిపారు. ఆరోగ్య సమస్యలు ఎక్కువగా నమోదు అవుతున్న గ్రామాల్లో దృష్టి సారించాలని, అందుకు గల కారణాలపై సంబంధిత శాఖలతో సమన్వయం జరిపి నివారణకై చర్యలు చేపట్టాలన్నారు. పోషణ అభియాన్ కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించి శిశువులు, గర్భిణీలు పౌష్టికాహార లోపానికి గురికాకుండా కృషి చేయాలని ఆయన చెప్పారు. రక్త హీనతగా గుర్తించిన గర్భిణీలు, బాలింతలు, శిశువులు, కిశోర బాలికలు, మలేరియా, డెంగ్యూ తదితర సీజనల్ జ్వరాల వివరాల జాబితాను ఎప్పటికప్పుడు సిద్ధం చేస్తూ సత్వరమే చికిత్స అందించి వారి ఆరోగ్య స్థితి మెరుగుపడే వరకు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. మారుమూల గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో అవసరమైన మందులు, పరీక్షలు అందుబాటులో ఉంచి అక్కడ ప్రజలు వైద్య పరంగా ఎటువంటి అసౌకర్యానికి గురికాకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఆరోగ్య సమస్యలున్న వారిని క్షేత్ర స్థాయిలో త్వరగా గుర్తించడంలో ఆశ కార్యకర్తలు కీలకంగా ఉండాలన్నారు. ప్రతీ ఆరోగ్య కార్యక్రమం ఆవశ్యకతపై ప్రజల్లో అవగాహన పెంపొందించి అందరిని భాగస్వామ్యం చేస్తూ ప్రజల మెరుగైన ఆరోగ్యానికై కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్బిఎస్ కె ప్రోగ్రాం అధికారి డా. రఘుకుమార్, వైద్యాధికారులు డా.కిరణ్ కుమార్,డా.నిఖిల, డా.శశిధర్, డా.కిరణ్మయి, డా.మాధురి,డా. ప్రియాంక ,సూపర్వైజర్స్,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎమ్ఎఫ్‌జి వెయ్యివ శాఖ ప్రారంభం సందర్భంగా పోస్టల్ స్టాంపు కవరు విడుదల

విశాలాంధ్ర-రంపచోడవరం : భారతదేశపు బ్యాంకేతర ఆర్థిక రంగం (ఎన్‌బిఎఫ్‌సి)లోప్రముఖసంస్థ అయినఎస్ఎమ్ఎఫ్‌జి ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్ వాషి, నవీ ముంబైలో తమ 1000 వ శాఖను ప్రారంభిస్తున్నట్లు తెలిపింది. ల్యాండ్‌మార్క్ వంటి ఈ సంఘటనవలన దేశంలో తమ ప్రాభవాన్ని విస్తరించడం, వ్యాప్తి తక్కువగా ఉన్న మార్కెట్లకు కూడా ఆర్థిక సేవలను అందించాలన్న దృఢనిశ్చయాన్ని కి గుర్తుగా ఒక ప్రత్యేక కవర్ ని, మై స్టాంప్ ని విడుదల చేయడానికి ఎస్ఎమ్ఎఫ్‌జి ఇండియా క్రెడిట్ ఇండియా పోస్ట్ తో చేతులు కలిపిందనీ ఆ సంస్థ ఏపీ ప్రతినిధి చెప్పారు. ఈ అధికారిక విడుదల ఉత్సవ సభను, ముంబై లోని జపాన్ కాన్సలేట్ జనరల్ నుండి కాన్సల్ జనరల్ యాగి కోజి, మహారాష్ట్ర సర్కిల్ తపాలా సేవల (హెచ్‌క్యూ) నిర్దేశకులు అభిజిత్ బన్సోడేలతోబాటు, ఎస్ఎమ్ఎఫ్‌జి ఇండియా క్రెడిట్ ఎమ్ డి శాంతను మిత్రా పాల్గొన్నారు. 1000 వ శాఖను ప్రారంభించడం, అతి పెద్దదైన, వైవిధ్యభరితమైన భారతీయ మార్కెట్లో లోతుగా విస్తరించడం పట్లఎస్ఎమ్ఎఫ్‌జి ఇండియా క్రెడిట్ యొక్క వ్యూహాత్మక దృష్టికోణానికి చిహ్నంగా నిలిచిందన్నారు. 2007 లో ప్రారంభమైనప్పటినుండి, అభివృద్ధిపథంలో ఏకరీతిన ముందడుగు వేస్తున్న ఈ కంపెనీ, ప్రస్తుతం 670 పట్టణాలలోనూ, 70,000 గ్రామాల్లోనూ 23,000 మంది ఉద్యోగుల కార్మికశక్తి తోడ్పాటుతో పని చేస్తోందన్నారు. గడచిన రెండేళ్లలో, ఎస్ఎమ్ఎఫ్‌జి ఇండియా క్రెడిట్ దాదాపు 300 శాఖలను ప్రారంభించిందని, వీటిలో గణనీయంగా 95 శాతం శాఖలు రెండో శ్రేణి పట్టణాలు, అర్ధ-గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు అయ్యాయన్నారు. ఇలా వ్యాపించడం, భారతదేశపు వైవిధ్యభరితమైన ప్రజానీకానికి క్రెడిట్ ప్రాప్తిని అందుబాటులోకి తేవాలని, వారు ఆర్థికంగాస్వతంత్రులయ్యేలా సశక్తీకరించాలన్న లక్ష్యం అని చెప్పారు.

గుడికి విద్యుత్ జూమర్ లైటు అందజేత

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని జోగమ్మపేట గ్రామంలో కొత్తగా నిర్మించిన శ్రీశ్రీశ్రీభోగితల్లి ఆలయానికి ఎం.బూర్జ వలస గ్రామానికి చెందిన ఊన్న గోవిందరావు, ఆతని కుమారుడు మణికంఠలు విద్యుత్ జూమర్ లైటును మంగళ వారం కమిటీ సభ్యులకు అందజేసారు. సీతానగరం, పెద భోగిలి, బుడ్డిపేట, అప్పయ్యపేట, జోగమ్మపేట గ్రామాలకు గ్రామదేవతగా భోగితల్లిను కొలుస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే బుడ్డిపేట, అప్పయ్యపేటలలో అమ్మతల్లి గుడులు ఉండగా గతనెలలో జోగమ్మపేటలో నిర్మించి ప్రారంభించినట్లు గ్రామ కమిటీ సభ్యులు తెలిపారు. అందరి దాతల సహకారంతో నిర్మించిన గ్రామ దేవత ఆలయాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకోవాలని కోరారు. మంగళ వారం జోగమ్మపేట గ్రామానికి చెందిన భక్తులు పాల్గొని అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. ఇప్పటికే ఈగ్రామంలో కోరినకోర్కెలు తీర్చే శ్రీశ్రీశ్రీ సుబ్బమ్మ పేరంటాలు అమ్మవారి గుడి ఉన్న సంగతి తెలిసిందే. నేటి కాలంలో ప్రకృతి దేవతలను ఆరాధించే భక్తులకు ఆయురా రోగ్యాలు కలుగుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

సంపూర్ణత అభియాన్‌పై శిక్షణ

విశాలాంధ్ర-కురుపాం : ప్రతీ ఒక్క అంగన్వాడీ కార్యకర్త, ఆశా వర్కర్లు సంపూర్ణత అభియాన్ లక్ష్యం పూర్తి చేయాలని ఎంపీడీవో ఎస్ అప్పారావు సూచించారు. మంగళవారం మండలంలోని మొండెంఖల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంపూర్ణత అభియాన్,నేషనల్ న్యూట్రిషన్ వీక్‌లో భాగంగా అంగన్వాడీ టీచర్స్‌కి ఆశా కార్యకర్తలకు అనుసంధానం చేస్తూ శిక్షణ తరగతులు నిర్వహించారు..ఈ సందర్భంగా ఎంపీడీవో అప్పారావు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సెప్టెంబర్ నెల మొదటి వారంలో అంగన్వాడి టీచర్లు మరియు ఆశా కార్యకర్తలతో కన్వర్జెన్సీ మీటింగ్ పెట్టడం జరిగిందని అన్నారు. గ్రామీణ గిరిజన ప్రాంతాలలో హెల్త్ అండ్ న్యూట్రిషన్ మీద అవగాహన ఇవ్వడం జరిగిందని అన్నారు, సమస్యలు ఏమైనా ఉంటే అవి ఏరకంగా పరీక్షించాలి, వాటి మీద ఎవేర్నెస్ ఇవ్వడం జరిగిందని అన్నారు. డాక్టర్ ప్రజ్ఞ మాట్లాడుతూ ప్రతి గర్భిణీకి మరియు బాలింతకు వాళ్లకి కావలసిన సంపూర్ణమైన పోషణ అంగన్వాడీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది అందించేలా చూడాలని, వాటి ద్వారా వచ్చేపోషకాలు దాని విలువలను గురించి ప్రతి అంగన్వాడీ టీచర్ కు ఆరోగ్య కార్యకర్తలకు తెలియజేస్తూఈరోజు ఇకనవజెన్సీ మీటింగ్ పెట్టడం జరిగిందని అన్నారు. వైద్యాధికారి డాక్టర్ హర్ష, అంగన్వాడీ టీచర్లు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని రైతులంతా సద్వినియోగం చేసుకోండి

తెదేపా మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు పూర్ణచంద్రరావు, లక్ష్మణ్

విశాలాంధ్ర-చింతపల్లి : పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు కిలో పూర్ణచంద్రరావు, ఆంద్రాబు లక్ష్మణ్ అన్నారు. మండలంలోని అంజలి శనివారం కిటుముల పంచాయతీ లలో వ్యవసాయ శాఖ అధికారులు మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారు మాట్లాడుతూ అల్పపీడనం కారణంగా మన్యంలో రైతులకు అపార నష్టం వాటిల్లిందన్నారు. వర్షాలు అవసరమైన వ్యవసాయ అదనులో కురవని వర్షాలు నేడు అల్పపీడన ప్రభావం వలన ఎడతెరిపి లేకుండా కురుస్తుండడం వలన పంటలు చాలావరకు దెబ్బతిన్నాయన్నారు. ఇందులో వేరుశనగ కూడా ఉందన్నారు. ఇటువంటి సమయంలో వ్యవసాయ శాఖ అధికారుల, శాస్త్రవేత్తల సూచనలు, సలహాలు రైతులకు ఎంతో అవసరం అన్నారు. పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. రైతులంతా వ్యవసాయ శాఖ అధికారులు ఇస్తున్న సూచనలతో పంటలను కాపాడుకునేందుకు అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు గొల్లోరి మంగు, గెమ్మెలి అబ్బాయి నాయుడు, మహేంద్ర, నాగు, మధు, లోకేష్, అయా గ్రామ పంచాయితీల ప్రజలు, ప్రతినిధులు పాల్గొన్నారు.

కోసంగూడలో జీడిపంట పునరుద్ధరణపై శిక్షణ

విశాలాంధ్ర-కురుపాం : మండలంలోని నీలకంఠాపురం పంచాయతీ కోసంగూడ గ్రామంలో నీలకంఠపురం, వొబ్బంగి రైతు ఉత్పత్తిదారుల సంఘాల రైతులకు జీడి పంటల పునరుద్ధరణ పథకంపై జీడి తోటల యాజమాన్యంలో కొమ్మల కత్తిరింపు ,ఎరువుల యాజమాన్యం, అధిక దిగుబడి సాధించడానికి కావలసిన పంట యాజమాన్యం పై రైతు ఉత్పత్తిదారుల సంఘం రైతులకు శిక్షణ ను నేటివ్ ఇకో ఆర్గానిక్ రూట్స్ నిర్వహించారు. వారి వద్ద నుండి ఈ పథకంకు అవసరమైన పత్రాలను సేకరించారు .ఈ శిక్షణా కార్యక్రమాన్ని నేటివ్ ఇకో ఆర్గానిక్ రూట్స్ ఉద్యాన మరియు వ్యవసాయ మాక్స్ ఎఫ్ పి ఓ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఉద్యాన ఉద్యాన శాఖ అధికారి సిహెచ్ గిరిజ, ఎఫ్ పి ఓ వినోద్‌కుమార్, అగ్రికల్చర్ కన్సల్టెంట్-సోనియా, గ్రామ పెద్దలు ఎం.గణపతి, ఎం అడ్డమేశ్వర రావు, బి దుర్గారావు, వివిధ గ్రామాల రైతులు హాజరు కావడం జరిగింది. వారికి జీడితోట లకు తీసుకెళ్లి ఏవిధంగా మొక్కను సంరక్షించాలో కూడా తెలియజేయడం జరిగింది. అంతే కాకుండా కదిరి-6 అనే హైబ్రిడ్ కంది పంట విత్తనాలను వరి పంట గట్లుపై బోర్డర్ క్రాప్ పెంచుటకు తిరిగి విత్తన సేకరణ చేయడానికి రైతులు కు ఈ సమావేశం లో అందజేయడం జరిగింది.

టాటా మోటార్స్ నుంచి మిడ్ ఎస్యూవీ కర్వ్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-పాడేరు : భారతదేశపు ప్రముఖ ఆటోమోటివ్ తయారీదారు టాటా మోటార్స్ టాటా కర్వ్వ్ ఎస్యూవీ కూపే ప్రారంభ పరిచయ ధరను రూ. 9.99 లక్షల వద్ద ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. టాటా మోటార్స్ కర్వ్వ్ ని మూడు ఇంజన్ ఎంపికలలో విడుదల చేసింది. ఇవన్నీ అధునాతన డ్యూయల్ క్లచ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్‌తో వస్తాయనీ, ఇది కంపెనీకి ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందనీ టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్ విభాగ ఎండి శైలేష్ చంద్ర చెప్పారు. ఐసీఈ ప్రత్యామ్నాయాలతో వేగంగా అభివృద్ధి చెందుతున్న మిడ్ ఎస్ యూవీ సెక్టార్‌లోకి ఇన్వెంటివ్ డిస్ట్రప్టివ్ బాడీ రూపంలోకి ప్రవేశించిందన్నారు. శక్తివంతమైన కొత్త హైపెరియన్ గ్యాసోలిన్ డైరెక్ట్ ఇంజెక్షన్ ఇంజన్, 1.2 లీ పెట్రోల్ ఇంజన్, కొత్త 1.5 లీ డీజిల్ ఇంజన్‌తో సెగ్మెంట్‌లో మొదటి డ్యూయల్ క్లచ్ ట్రాన్స్‌మిషన్‌తో కస్టమర్‌లకు వారి వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా మంచి ఎంపికలను కంపెనీ అందిస్తోందనీ తెలిపారు. గోల్డ్ ఎసెన్స్, డేటోనా గ్రే, ప్రిస్టైన్ వైట్, ఫ్లేమ్ రెడ్, ప్యూర్ గ్రే మరియు ఒపెరా బ్లూ అనే ఆరు ప్రత్యేక రంగులు టాటా కర్వ్‌లో అందుబాటులో ఉన్నాయనీ చెప్పారు.

అధైర్య పడొద్దు అండగా ఉంటాం

వరద ప్రాంతాలలో ప్రజలకు మంత్రి సంధ్యారాణి భరోసా

విశాలాంధ్ర-సాలూరు: భారీ వర్షాలు, వరదలతో ముంపునకు గురై సమస్యలు ఎదుర్కొంటున్న ప్రజలకు అన్నివిధాలా అండగా ఉంటామని ఏఒక్కరూ అధైర్యపడవద్దని రాష్ట్ర స్త్రీ శిశుసంక్షేమ శాఖామంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. మంగళవారం విజయవాడలో 18,29,20 డివిజన్లలో వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించి బాధితులను పరామర్శించారు. భారీ వర్షాల నేపథ్యంలో వరదనీటి వలన ఏర్పడుతున్న ఇబ్బందులను ప్రజలు మంత్రికి వివరించారు. 18 వ డివిజన్‌లో చలసాని నగర్, వారధి జంక్షన్,రాణిగారితోటలో 150 ఇళ్ళవరకు పూర్తిగా నీట మునిగాయని గుర్తించి అక్కడ ప్రజలకు అల్పాహారం, పాలు,త్రాగునీరు ని మంత్రి స్వయంగా ప్రజలకు అందించారు. 19 వ డివిజన్ పర్యటనలో పోలీస్ క్వార్టర్స్ ఆనుకొని ఉన్న గోడ తుఫాన్ ప్రభావంతో కొంతమేరకు వాలడంతో గోడ పడిపోయే ప్రమాదం ఉందని స్థానికులు చెప్పడం తో వెంటనే గోడను తొలగించాలని అధికారులకు ఆదేశించారు. 20 వ డివిజన్ పరిధిలో గౌతమినగర్,రణదేవ్ నగర్,నెహ్రూ నగర్ పర్యటనలో కరకట్టకు ఆముకొని ఉన్న ప్రాంతంలో సుమారు 500 పశువులకు దాణా లేక ఆకలితో అలమటిస్తున్నాయని స్థానికులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే పశువులకు దాణా ఏర్పాటు చేయాలని కలెక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమం లో స్థానిక ఎమ్మెల్యేలు,అధికారులు ఆమె వెంట ఉన్నారు.

ఆశ వర్కర్ల వేతనాలు పెంచాలని సిఐటియు డిమాండ్

విశాలాంధ్ర-జికే వీధి : జికె వీధి మండలం పెదవలస పిఎచ్‌సీలో ఆశ వర్కర్ వేతనాలు పెంచాలని సిఐటీయు నాయకులు డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 9న ప్రభుత్వం ఏపీ ఆశ వర్కర్స్ సిఐటియు రాష్ట్ర ప్రతినిధి వర్గంతో జరిపిన చర్చల్లో కుదిరిన ఒప్పందల జీవో లో సర్క్యులర్ ని వెంటనే విడుదల చేయాలని స్థానిక సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు. ఈసమవేశంలో సిఐటియు జిల్లా సహయకార్యదర్శీ. గడుతూరి సత్యనారాయణ మాట్లాతూ ఆశ వర్కర్ల వేతనాలు పెంచాలని కోరారు. అశా వర్కర్లు సమస్యలపై కుటుంబ సంక్షేమ శాఖ అధికారులు యూనియన్ రాష్ట్ర ప్రతినిధి వర్గంతో సదస్సులో కుదిరిన ఒప్పందల జీవోలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఏపీ ఆశ వర్కర్స్ యూనియన్ పెద వలస పిహెచ్ యూనియన్ అధ్యక్షులు సాగని కృష్ణకుమారి కార్యదర్శి రమాదేవి, అరుణ జ్యోతి ,ప్రభ గంగాభవాని, సుందరమ్మ తదితరులు పాల్గొన్నారు.

జీతాల కోసం వివోఏల ఇక్కట్లు..!

ఏడు నెలలుగా జీతాలు పొందని వెలుగు వివోఏలు

విశాలాంధ్ర-జి.మాడుగుల : అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగుల మండల పరిధిలో ఉన్న వివిధ గ్రామాఖ్య సంఘాల ఆధ్వర్యంలో పని చేస్తున్న వెలుగు విఓఏలకు 7నెలల జీతాలు లేక ఇబ్బందులకు గురవుతున్నారు. వెలుగు వివో ఏ ఉద్యోగుల యూనియన్ మండల అధ్యక్షులు వి.మహేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ జీతాలు లేక తమ కుటుంబ సభ్యులు అనారోగ్య పరిస్థితులలో కూడా వైద్యం చేయించ లేకపోతున్నామని ఆవేదన వ్యక్తపరిచారు. నిత్యావసర సరుకులు తెచ్చుకోవటానికి కూడా డబ్బులు లేక కుటుంబ జీవనం అగమ్య గోచరంగా ఉందన్నారు. జీతాలు లేక ఇబంధులు పడుతుంటే ఒక పక్క అధికారులు నుంచీ తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటున్నామని వాపోయారు. నెల వస్తుంది అంటే ఆన్ లైన్ వర్క్ లు, వివిధ రకాల అప్పు వసూలు, సకాలంలో పనిజరగాలని లేదంటే జీతలు ఆన్ లైన్ లో నమోదు చేయమనే బెదిరింపులకు కూడా లోనవుతున్నామన్నారు. రోజూరోజుకి అప్పు వసూలకు డ్వాక్రా సంఘాల సమావేశాలకు వెళ్ళాలనీ, అంటే ఒక గ్రామాఖ్య సంఘం పరిధి లో కనీసం 9 లేదా10 గ్రామాలు ఉంటాయని, ఒకొక్క గ్రామం 4 నుండి 5 కి.మీ ఉంటుందని, ఆ గ్రామనికి వెళ్ళాలి అంటే వాహనంలో కనీసం ఒక లీటరు అయిల్ అయిన పోస్తే కానీ వెళ్ళలేమని చెప్పారు. రావాలసిన బకాయి వేతనాలు నిలిపి వేస్తే తాము ఎలా పని చేయాలనీ ప్రశ్నించారు. వడ్డీకి అప్పు చేయాల్సి వస్తుందని, అప్పులు ఇప్పించాల్సిన వీఓఏ లే అప్పుల కోసం తిరగడం శోచనీయమన్నారు. ఇకనైనా అధికారులు స్పందించి తాము పడుతున్న ఇబ్బందులు గుర్తించి తమకు వెంటనే బకాయి జీతాలు ఇప్పించాలని మహేష్ కోరారు.

నా భార్య ఆరోగ్యం గత నెల రోజులుగా బాగోలేదు, పచ్చకామెర్లు అయినా ఆర్థిక సమస్య వలన మెరుగైన వైద్యం అందించలేక పోతున్నాను.

- సీదరి మత్యలింగం, అందంగిసింగి గ్రామ సంఘం వీఓఏ

నా ఆరోగ్యం వారం రోజుల నుండి బాగోలేదు, మలేరియా, టైఫాయిడ్, సరైన సమయంలో వేతనాలు అందక ఇబ్బంది కరంగ ఉంది. అధికారులు స్పందించి జీతాలు తొందరగా వచ్చేలా చూడాలి.

- రాణిజి, రోలంగిపుట్టు గ్రామ సంఘం వీఓఏ